RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 35 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28 సోమవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోన్న బిజెపి ప్రభుత్వం







**• మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కెఎల్ఆర్**

కందుకూరు,ఏప్రిల్ ,27,(నగరనిజం) :రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కెఎల్ఆర్ దుయ్యబట్టారు. నేదునూరు,బాచుపల్లి గ్రామాల్లో కందుకూరు మండల పరిషత్ మాజీ వైస్ ఎంపిపి గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ మహ్మద్ అఫ్జల్ బేగ్ ల ఆధ్వర్యంలో ఆదివారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చెనగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన ఇంటింటికి తిరిగి రాజ్యాంగం గురించి బాపు గురించి వివరించారు.గ్రామశాఖ అధ్యక్షుడు బొర్ర సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుష్ప దర్శన్, సొసైటీ డైరెక్టర్ సాద పాండురంగారెడ్డి,సోలిపేట అమరేందర్ రెడ్డి అధ్యక్షతన పిసిసి సభ్యులు దేపాభాస్కర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి,బొక్క జంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,ఇంచార్జి పెంటారెడ్డి ఆయన వెంటవచ్చి పాల్గొన్నారు. గ్రామంలో తొలుత మహాత్మ గాంధీ,అంబేద్కర్,జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ,అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివని అన్నారు.బిజెపి రాజ్యాంగ మార్పు కుట్ర ప్రజలకు తెలియజేయాలన్నారు.మనుస్మృతిని అమలు చేయాలనేది బిజెపి కుట్రలో భాగమన్నారు.అంబేద్కర్,మహాత్మా గాంధీలు రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామంలో పర్యటించారన్నారు.బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా బిజెపి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్ధించడం సిగ్గుచేటని,ప్రధాని మౌనం వహించడం పట్ల కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జైసంవిధాన్ నినాదం దేశంలోని అన్ని రాష్ట్రాలలో చేస్తున్నారన్నారు.బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు సిద్ధమవుతున్న బిజెపి నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.రాజ్యాంగ రక్షణే మా ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి, కప్పటి పాండురంగారెడ్డి,అందుగుల సత్యనారాయణ,సరికొండ పాండు,డిల్లి శ్రీధర్ ముదిరాజ్,మూల హన్మంత్ రెడ్డి,బొక్క భుపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,బొమ్మకూరు ప్రశాంత్ కుమార్,కుందూరి యుగంధర్ గౌడ్, అండెకర్ సురేందర్,నాయకులు ఏరిగేశట్టి నర్సింహా,వరికుప్పల బాబు,ఇంద్రకంటి రాకేష్ గౌడ్,సయ్యద్ అజీజ్,బుక్క ప్రశాంతి పాండు రంగారెడ్డి,ఎగ్గిడి జగదీశ్,గాదె కుమార్ మీగడ శేఖర్,సరికొండ జగన్,కత్తుల నరేష్,బోయ భాస్కర్,చేగురి మల్లేష్,శేఖర్ మీగడ యాదగిరి,బాలయ్య,జగన్,సంజీవ, ప్రవీణ్ రెడ్డి,యాదిరెడ్డి,సంజీవరెడ్డి,మాధవ రెడ్డి,మహేష్,పాండు,పర్వేజ్,మున్వార్,సోహైల్,శ్రీకాంత్,టిల్లు,బోయ భాస్కర్, ప్రశాంత్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరంగల్ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు..





చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 27(నగర నిజం):తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ బిఆర్ఎస్,సకలజనులకు సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చౌడాపూర్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో,ప్రధాన చౌరస్తాలో,ఆయా గ్రామాలల్లో గులాబీ జెండాను ఎగరవెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల చిరకాల వంచను నెరవేర్చి,ప్రత్యేక రాష్ట్రాలు సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని అన్నారు.స్వరాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అభివృద్ధిలోనే రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని అన్నారు.కెసిఆర్ పాలన తీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని,సకలజనులకు సంక్షేమం అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,రైతుబంధు,రైతు బీమా,దళిత బంధు,బీసీ బందు,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ,కెసిఆర్ కిట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల అభివృద్ధికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు.కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని,ఎప్పటికైనా తెలంగాణ ప్రజల బాగోగులను చూచే ఏకైక పార్టీ గులాబీ పార్టీ అని అన్నారు.తెలంగాణ ప్రజల పార్టీ రజతోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని,రజతోత్సవాన్ని తెలంగాణ ప్రజలు పండుగల భావిస్తున్నారని చెప్పారు.ఇందులో భాగంగానే వరంగల్లో నిర్వహిస్తున్న రజోత్సవ వేడుకలకు నియోజకవర్గం నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలి వెళ్లారు.సభకు వెళ్తున్న వాహనాలకు జెండాను ఊపి స్వాగతం పలికారు. ప్రతి పల్లె నుంచి గులాబీ దండు వరంగల్ సభకు తరలివచ్చారని ఈ సందర్భంగా పలువురు నాయకులు చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలిపల్లిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 27(నగర నిజం ):మండల పరిధిలోని చాకలిపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైంది.గ్రామానికి చెందిన హరిజన్ మల్కమ్మ కుటుంబసభ్యులు ఆదివారం పొలం పనుల మీద బయటకువెళ్లారు.అంతలోనే షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో నిప్పంటుకుంది.ఇంట్లో ఉన్న సామాన్లు,వస్తువులు,తినుబండరాలు, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్థులు గమనించి నీటితో మంటలను చల్లార్చారు.అనంతరం గ్రామస్తులు సహాయంతో మంటలను పూర్తిగా ఆర్పివేశారు.ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో హరిజన్ మల్కమ్మ కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## జై శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు, కొత్తపేట డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో

## కీర్తిశేషులు కాశపాగ లలితాబాయి నెల మాసికం జ్ఞాపకార్థంగా ఆమె భర్త కాశపాగ బలరాం నేతృత్వంలో అన్నదానం ఏర్పాటు



**కీర్తిశేషులు శ్రీమతి కాశపాగ లలితా బాయ్**

**ఇట్లు**
**కుటుంబ సభ్యులు**
**భర్త కాశపాగ బలరాం**
**కొడుకులు-కోడళ్ళు**
**కూతుళ్లు -అల్లుళ్లు**
**మనవలు-మనవరాలు**



కొత్తపేట / నగరనిజం: కొత్తపేట డివిజన్ జై శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు, కొత్తపేట డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో కొత్తపేట మోహన్ నగర్‌లో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దాతలు కీర్తిశేషులు కాశపాగ లలితాబాయి నెల మాసికం జ్ఞాపకార్థంగా ఆమె భర్త కాశపాగ బలరాం నేతృత్వంలో అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. పేద ప్రజలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదానాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ..., సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు జై శ్రీరామ సేవా సమితి కృషి చేస్తుందన్నారు. నిరుపేదలకు, అవసరమైనవారికి చేయూత ఇవ్వడం మన ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములవాలని పిలుపునిచ్చారు.కార్పొరేటర్ నాయికోటి పవన్ మాట్లాడుతూ, ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ వంటి నాయకులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఒక శ్రేయస్సు దిశగా మార్పులు సంభవిస్తాయన్నారు. సేవా కార్యక్రమాలను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ , కాశపాగ బలరాం కుటుంబానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో వంట సామాను వంట ఏర్పాటు చేయడానికి ఎలాంటి డబ్బులు తీసుకోకుండా, ఆటో ఏర్పాటుచేసి, వారు చేస్తున్న సేవలు మరవలేవని ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ వారిని కొనియాడారు.అన్నదాన కార్యక్రమంలో జై శ్రీరామ సేవా సమితి సభ్యులు, సుందర్ నారాయణ, సంగ్రం,ప్రవీణ్ కుమార్, భరత్, చరణ్, సాయి, భాను ప్రకాష్, రాజు, చందు, ఆర్. చైతన్య బాయ్, శైలజ, రేణుక, త్రాచి,తనుష్, హర్షిత్, ఆటో సాయి, , బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అమరవీరుల స్థూపం ,కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలు**
- **పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**








షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 27 నగర నిజం: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళు న్న సందర్భంగా గన్ పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మరియు ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మరియు మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు,ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మరియు పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించి వరంగల్ కి బయలుదేరారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి వరంగల్ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు

**• పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్,సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**




షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 27 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీలోని మున్సిపల్ చైర్ పర్సన్ బాతూక లావణ్య దేవేందర్ యాదవ్, తో కలిసి బిఆర్ఎస్ శ్రేణులు గులాబి జెండాను ఎగురవేసి వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇది ఏ రాజకీయ లబ్ధి కోసమో చేస్తున్నటువంటి సభ కాదన్నారు.టిఆర్ఎస్ (బిఆర్ఎస్) స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న సభ అని అన్నారు.దేశ చరిత్రలో ఎన్నో పార్టీలు పుట్టుకు వచ్చి కనుమరుగై పోయాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, షాద్నగర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నరేందర్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్, మాదారం నరసింహా గౌడ్, సోమ్లా నాయక్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,మాజీ ఎంపిటిసి జంగ గళ్ళ కృష్ణయ్య, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగాగళ్ళ శివకుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల లక్ష్మయ్య,జనార్దన్ రెడ్డి, సత్యం,రాజశేఖర్,రవి నాయక్,శ్రీను చారి,రాఘవేందర్ యాదవ్, జంగా గళ్ళ ప్రవీణ్,బాలు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జైబాపు- జైభీమ్ కార్యక్రమంలో గిరిజనుల ఇంట్లో సన్నబియ్యం విందు భోజనం చేసిన కెఎల్ఆర్







కందుకూరు,ఏప్రిల్ 27 (నగర నిజం) :జైబాపు- జైభీమ్ కార్యక్రమంలో పాల్గొనిగిరిజనుల ఇంట్లో సన్నబియ్యం విందులో గిరిజనులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అన్ని వర్గాలకు అందే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ పుణ్యమే అని ఆయన తెలిపారు.భారత రాజ్యాంగం ఇచ్చిన ఫలాలతోనే నేడు ప్రభుత్వ, రాజకీయ పదవులు అందుతున్నాయని ఆయన అన్నారు.కందుకూరు మండలం మన్నెగూడ తండాలో నేనవత్ జెమ్లాదేవి, జెమ్లా ఇంట్లో సన్నబియ్యం-సహపంక్తి భోజన కార్యక్రమంలో కేఎల్ఆర్ పాల్గొన్నారు.తండాలో మహిళలు, చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఆయన ఇండ్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు లేని వారికి ఇప్పిస్తానని కిచ్చెన్న వారికి హామీ ఇచ్చారు.అట్టడుగు వర్గాలకు భూములు, ఇండ్లు ఇచ్చారని నాటి ప్రధాని ఇందిరాగాంధీని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం,సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్నబియ్యం పేదోడికి కడుపునిండ పెట్టాలని,ఇందిరమ్మ ఇళ్లు, స్థలాలు ఇవ్వాలని తలచడం పట్ల లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.సమసమాజ నిర్మాణం సమానత్వంతోనే సాధ్యమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేద,బడుగు,బలహీన వర్గాలకు రిజర్వేషన్లు,ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆయన కొనియాడారు.భీమ్ రావ్ జీ ఇచ్చిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ప్రభుత్వ పదవులు,మార్కెట్ కమిటీల్లో ఎస్సీ,ఎస్టీ,బిసిలకు స్థానం దక్కుతుందని ఆయన అన్నారు.బిసిలకు 42శాతం రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ చేసి ఆయా ఉపకులాలకు న్యాయం చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.క్రమంతప్పకుండా ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లు,రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేస్తామని చెప్పారు.ప్రభుత్వ పథకాలు రైతురుణమాఫీ,ఉచిత విద్యుత్,సన్నబియ్యం,గ్యాస్ అందే వారి ఫోటోలను బోర్డులుగా పెట్టాలని స్థానిక నాయకులకు లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీలు,ఇందిరమ్మ కమిటీ, గ్రామ కమిటీలా నాయకులు సహా స్థానికుల ప్రజలు పెద్ద ఎత్తున్న కేఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన కాంటాక్ట్ అసోసియేషన్ సభ్యులు



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 ( నగరనిజం ) : పెద్ద అంబర్పేట్ మున్సిపల్ నూతనంగా ఏర్పాటైన కాంటాక్ట్ అసోసియేషన్ సభ్యులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తమ యొక్క నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాల్లాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. వివిధ పనుల నిమిత్తం, తదితర సమస్యలపై ఎమ్మెల్యేతో కలిసి చర్చించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు నూతన కాంటాక్ట్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంటాక్ట్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంటాక్ట్ అసోసియేషన్ అధ్యక్షులు యంజాల సంజీవ, ఉపాధ్యక్షులు రవీందర్, విజేందర్ యాదవ్, కార్యదర్శి విక్రమ్ బాబు, జాయింట్ ప్రధాన కార్యదర్శులు మహేష్ గౌడ్, పండుగుల రమేష్ గౌడ్, కోశాధికారి సోమగోని రమేష్ గౌడ్, సలహాదారులు రాజు, కార్యవర్గ సభ్యులు లింగస్వామి, సందీప్, శివరాజ్, లక్ష్మణ్, ప్రవీణ్, నారాయణ, కరున్ కుమార్, అఖిల్, స్వామి, తదితరులున్నారు.

## కిరణా దుకాణంలో అంగన్వాడీ గుడ్లు అమ్మకం



చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 27(నగర నిజం ):గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు అందాల్సిన అంగన్వాడీ గుడ్లు కిరాణా షాప్ లో దర్శనమిచ్చిన సంఘటన చౌడాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించే ప్రక్రియలో భాగంగా కోడిగుడ్లను సరఫరా చేస్తోంది.అయితే ఈ కోడి గుడ్లు లబ్ధిదారులకు సక్రమంగా అందడం లేదనే విమర్శలు తరుచూ వస్తున్నాయి.ఈ క్రమంలో ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లపై స్టాంపు వేసి సరఫరా చేస్తోంది.దీని ద్వారా బయట మార్కెట్లో ఉచిత సరఫరా గుడ్ల విక్రయాలు అరికట్టేందుకు వీలైంది. అయితే మండల కేంద్రంలో ఇంకా పరిస్థితిలో మార్పు కన్పించడం లేదు. మండల కేంద్రంలో ఓ కిరణా దుకాణంలో గుడ్లు కొనుగోలు చేయడానికి వెళ్లిన స్థానికులకు అంగన్వాడీ గుడ్లు ఇవ్వడంతో వారు కొంత మందికి సమాచారం ఇవ్వడం జరిగింది.ఇట్టి విషయం పై చౌడాపూర్ కారోబార్ నరేష్ దుకాణదారున్ని నిలదీసి అడుగగా ఈ గుడ్లు నీకెవరు ఇచ్చారని ప్రశ్నించాడు.దీంతో పలువురు మహిళలు కొన్ని రోజులుగా తమకు గుడ్లు అందడం లేదని ఆరోపించారు.కానీ కిరాణా దుకాణంలో అమ్మకానికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు.ఏదేమైన పేదలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## చేగూరు కాంగ్రెస్ పార్టీ వీడే కారెక్కిన తాజ మాజీ వార్డు సభ్యుడు ఎల్ రవి గౌడ్, బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్



**షాద్నగర్ ప్రతినిధి ,ఏప్రిల్ 27, నగరనిజం: నందిగామ మండలం చేగూరు గ్రామ తాజ మాజీ వార్డు సభ్యుడు లెంకపోతుల రవిగౌడ్ ఆదివారం కాంగ్రెస్ వీడి కారెక్కారు.టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళపల్లి విఠల్ సమక్షంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ గులాబీ కండువా వేసి రవి గౌడ్ ను పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు టి రవి, బిఆర్ఎస్ నాయకులు ఎం కుమార్ గౌడ్, ఆర్ శివకృష్ణ గౌడ్, ఆర్ విజయ్ గౌడ్, పబ్బే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.**

## చలో వరంగల్ కేసీఆర్‌కు అండగా మేమంతా ముందుగా మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపు

- **ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు**
- **చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ఆధ్వర్యంలో**



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 27 నగర నిజం చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ మహాసభకు భారీ ఎత్తున బయలుదేరిన నందిగామ మండల పరిధిలోని చేగురు గ్రామ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ఆధ్వర్యంలో చేగుర్ గ్రామంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేసి చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీకి అండగా మేము ఉంటామని బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చేగుర్ మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, మాజీ వార్డ్ నెంబర్ ఎల్ రవి గౌడ్, నందిగామ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల నరసింహ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ శివకృష్ణ గౌడ్, పెబ్బే శేఖర్ , గుడ్ల శ్రీనివాస్ చారి, రమేష్, ఆర్ విజయ్ గౌడ్, ఎన్ జంగయ్య, నరసింహ గౌడ్, సోలిపేట వేణు గౌడ్, నరేందర్, గోస్తి రవి, ఎలికటే సురేష్, బాలరాజ్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నర్సప్పగూడ గ్రామ రజజోత్సవ సభకు బయలుదేరిన గులాబీ దండు

- **షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ గోవింద అశోక్ ,**





షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 27 నగర నిజం షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నిలబడి ప్రజా గొంతుకగా నిలిచిందని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బంటారం సుదర్శన్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ గోవింద అశోక్, అన్నారు.ఆదివారం వరంగల్ రజజోత్సవ సభకు బిఆర్ఎస్ నందిగామ మండల పరిధిలోని నర్సప్ప గూడ గ్రామ మాజీ సర్పంచ్ గోవింద అశోక్, నందిగామ మండల్ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్, ఆధ్వర్యంలో వరంగల్ సభకు గులాబీ దండు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కంఠక పాలన చేస్తుంటే ఎదిరించి పోరాడే శక్తి ఒక్క బిఆర్ఎస్‌కే ఉందన్నారు.బిజెపి,కాంగ్రెస్ ఒక్కటేనని,ఆ రెండు పార్టీలు అనుకొని పనిచేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ కాట్నా శేఖర్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేందర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బంటారం కృష్ణయ్య గౌడ్, జంగిల్ కుమార్, బంగారి రాజు, జంగిలి మల్లయ్య, కన్యాదానం యాదయ్య గౌడ్, కే యాదయ్య, కే సత్యం, ఎం కృష్ణ, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే శంషాబాద్ లో కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేస్తా పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్

- **బొగ్గులకుంట లోని శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం లో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన**
- **వేడుకకు ముఖ్యఅతిథిగా పి నరసింహమూర్తి, ఐపీఎస్ అధికారి అనంత శర్మ, తొండుపల్లి మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్**
- **కూచిపూడి నృత్య కళాకారులకు బహుమతులు అందజేత**






రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి):భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే కూచిపూడి నృత్య ప్రదర్శనను త్వరలోనే రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో నిర్వహించనున్నట్లు స్థానిక మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం వంటిదని అభిప్రాయపడ్డారు. చిన్నారులను కూచిపూడి నృత్య కళాకారులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం నాట్యాచార్యులను పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు నృత్య శారద శ్రీ పిల్లా ఉమామహేశ్వర పాతుడు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేత పురస్కారం అందుకున్న నేపథ్యంలో హైదరాబాద్ బొగ్గులకుంట లోని శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం లో అభినందన సభను నిర్వహించారు. ఘంటసాల పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి పి నరసింహమూర్తి తో పాటు ప్రముఖ ఐపీఎస్ అధికారి అనంతశర్మ, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యం ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన పలువురు చిన్నారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్... భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా చిన్నారులకు కూచిపూడి నృత్యంలో తర్ఫీదునిస్తూ తీర్చిదిద్దుతున్న శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం బృందాన్ని అభినందించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఘాన్సీమియా గూడ మాజీ సర్పంచ్ సిహెచ్ జగన్ గౌడ్, సురేష్ గౌడ్, బుచ్చిబాబు, సుబ్బారెడ్డి, వినయ్ కుమార్, శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



మెదక్ బ్యూరో /నగర నిజం: మనోహరాబాద్ :మండలం కేంద్రం లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 సంవత్సరముకు చెందిన పూర్వ విద్యార్థులు దండుపల్లిలోని శుభం గార్డెన్ లో 18 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు అందరు ఈ సమ్మేళనం లో పాల్గొని, గతంలో చదువుకున్న విద్యార్థి వ్యవస్థ, వారి గత అనుభవలను ఒకరికి ఒకరు చెప్పుకోవడం జరిగింది.. అలాగే స్నేహ మంటే ఆడుకోవడం కాదు. ఆదుకోవడం,, వాడుకోవడం కాదు, వదులుకోక పోవడం అంటు ఒకరికి ఒకరు తన అనుభవాలను చెప్పుకున్నారు... ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నగరనిజం
అక్షరనిజం నగరనిజం

28 సోమవారం,ఏప్రిల్,2025

# గ్రామ గ్రామాన హిందూ చైతన్యం తీసుకురావాలి

## -ప్రాంత క్షేత్ర సంఘటన మంత్రి సత్యంజీ-



ఏప్రిల్ 27,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీ వాణి శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం ఏర్పాటుచేసిన పరిషత్ కార్యక్రమంలో ప్రాంత క్షేత్ర సంఘటన మంత్రి సత్యం జి మాట్లాడుతూ,గ్రామ గ్రామాన విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలను సంఘటితం చేసి హిందూ ధర్మాన్ని నిలబెట్టాలని,గ్రామ గ్రామాన హిందూ చైతన్యం తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు నరసింహమూర్తి,కార్యాకారిని చింతల వెంకన్న,జిల్లా కార్య దక్షులు చంద్రయ్య,జిల్లా కార్యదర్శి నాగరాజు,అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ,భరత సింహారెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




నగరనిజం న్యూస్ ఏప్రిల్ 27 : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం పహల్గంలోని ఉగ్రవాదు ల మారనకాండకు నిరసనగా జవహర్ నగర్ కాప్రా మండలసిపిఐ కార్యదర్శి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ నియోజకవర్గా కార్యదర్శి తోటపల్లి శంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని మతం పేరుతో మారణ హొమం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని వారి ఆత్మకు శాంతి కలగాలని మరియు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు ఉగ్రవాదం ఇరికిపెంద చర్యని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి స్వరూప నాయక్ మహిళా సమాఖ్య కాప్రా మండల కార్యదర్శి కోదాస్ జయమ్మ.ఏఐటిసి కా ప్ర.మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య.సిపిఐ గిరి ప్రసాద్ నగర్ సహాయ కార్యదర్శి కొండ సత్యం సాగర్ గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు.రాజు నాయక్. సిపిఐ నాయకులు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ మహాసభకు హాజరు

- మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి



మెదక్ బ్యూరో/నగర నిజం తూప్రాన్, ఏప్రిల్ 27 .తూప్రాన్ మండల పరిధిలోనీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి నేతృత్వంలో జరిగిన సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేస్తూ వరంగల్ మహాసభను విజయవంతం చేయవలసిందిగా కోరినారు ఇందుకు అనుగుణంగా ఆదివారం రోజున తూప్రాన్ మండలంలోని యావాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు చేరి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ లో జరుగు మహా సభకు భారీ ఎత్తున తరలినారు. ఈ సందర్భంగా బొల్లంపల్లి బాబుల్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి తీరని నష్టాన్ని కలుగజేసిన కాంగ్రెస్ ప్రభుత్వామ్ అంతేకాకుండా వరంగల్ లో ఏర్పాటు చేసిన మహాసభను విజయవంతం చేయడానికి బయలుదేరడం జరుగుతుందని తెలిపారు. ఇందులో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శేరి నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, పిట్ల సింహం, చాకలి భూములు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు భారీగా తరలినారు.

# నర్సన్న చెంత హరినామ సంకీర్తనకు అడ్డంకులేల?

- తగు సౌకర్యాలు కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి డిమాండ్
- సాధనకు మే 7న హైదరాబాద్ లో భారీ ఎత్తున భక్తులతో సమ్మేళనం
- వైకుంఠ ద్వారం వద్ద స్వామి పాదాల చెంత గోడ పత్రికల ఆవిష్కరణ
- మే 7 న హైదరాబాద్ లో హైందవ భక్తి కళా సమ్మేళనం



యాదగిరిగుట్ట ఏప్రిల్ 27 (నగరనిజం న్యూస్ ) : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన యాదగిరిగుట్ట కొండపైన స్వామి సన్నిధిలో ప్రతి నిత్యం అఖండ హరినామ సంకీర్తన ఆలాపన కోసం భక్తులకు అనుమతి, నిర్వహణ కు ఏదేని మండపం, స్వామి దర్శనం, ఉచిత బస (గదులు), అన్నప్రసాదం వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి శనివారం ప్రభుత్వానికి, దేవస్థానం అధికారులకు విజ్ఞప్తి చేశారు. తొలుత పట్టణం లో కాలినడకన వైకుంఠ ద్వారం వద్దకు వచ్చి స్వామి పాదాల చెంత మే 7 న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన సమ్మేళన గోడపత్రికను భక్తులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సంకీర్తన ల కోసం గత మూడు సంవత్సరాలుగా ఎంతగా విజ్ఞప్తి చేసినా ఇటు యాదగిరిగుట్ట దేవస్థానం అధికారులు గాని, అటు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ గానీ సానుకూలంగా స్పందించ లేదన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం సంకీర్తనలకు తిరుమల తిరుపతి లో ఏడాది పొడవునా 365 రోజులు అవకాశం, సౌకర్యాలు కల్పించారని, అదే పద్ధతిలో యాదగిరిగుట్ట తో సహా రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో కూడా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.

**మే 7 న హైదరాబాద్ లో హైందవ భక్తి కళా సమ్మేళనం**

మే 7 న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన హైందవ భక్తి కళా సమ్మేళనాన్ని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నమయ్య కళాక్షేత్రం యాదగిరిగుట్ట కన్వీనర్ శిఖ గణేశ్ ఈ సందర్భంగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ అధికార ప్రతినిధి ఖాది జ్ఞాని మల్లికా వల్లభ, అన్నమయ్య కళాక్షేత్రం అధికార ప్రతినిధి బాలసుబ్రమణ్యం, అన్నమయ్య గృహ సాధన సమితి ప్రధాన కార్యదర్శి లక్ష్మేశ్వర్ దున్న, జై భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఖాది జ్ఞాని రాజు, భజన గురువు, ఎర్ర బాలయ్య,, కంకల సిద్ధులు, రచ్చ లక్ష్మీ, మిరియాల లక్ష్మీ, రచ్చ హేమలతతో సహా జానపద భక్తి కళా గురువులు, కళాకారులు, భక్తులు పాల్గొన్నట్లు శిఖ గణేశ్ తెలిపారు.



# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ ధరఖాస్తులు స్వీకరణ



మొయినాబాద్, 27 (నగర నిజం): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ధరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ మాలతీ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి మార్కుల ఆధారంగా పూర్తి చేసిన విద్యార్థిణి, విద్యార్థులందరూ ఆన్లైన్ వెబ్సైట్లో సందర్శించి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కళాశాలలో ప్రవేశానికి ఎంపిక చేపడుతుందని సూచించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈ ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి చివరి తేదీ మే 15 తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని గురుకులాల సొసైటీ కార్యదర్శి వర్షిణి ఆదేశాల మేరకు ధరఖాస్తుల స్వీకరణ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ధరఖాస్తు ప్రక్రియను కళాశాలలో ప్రవేశాన్ని కల్పిస్తున్న అవకాశాన్ని పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిణిలు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ మాలతీ పేర్కొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణంపై జిల్లా స్థాయి సమావేశం

- జిల్లా పి సి సి అబ్జర్వర్లు శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావు





ఖమ్మం: ఏప్రిల్ 27, ( నగర నిజం బ్యూరో ):మొన్న జరిగిన ఎన్నికలలో ఖమ్మం జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించిన నాయకులకు,కార్యకర్తలకు ,అభిమానులకు ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులతో మరియు ముఖ్య నాయకులతో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావులు. ముందుగా రాష్ట్ర జాతీయ గీతాన్ని ఆలపించననైనది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని. తెలిపారు .గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈరోజు జిల్లా స్థాయి సమావేశంలో గ్రామశాఖ మండల పట్టణ బ్లాక్ స్థాయి కమిటీలకు సుమారు 5గురి పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసేవారిని సూచించాలని, పార్టీ పదవులలో ఉండి పార్టీ కొరకు పనిచేయాలని, పని చేయలేనివారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు.అనంతరం రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మన జిల్లా నుండి అత్యధిక స్థానాలు అందించిన శ్రేణులకు పేరు,పేరున దన్యవాదాలు తెలిపారు, అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో మీ అందరూ భాగస్వాములై ఈ ప్రక్రియ పూర్తి త్వరిత గతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,పాలేరు నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ మన్నే సతీష్, రాష్ట్ర చేనేత, హస్త కళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ దొండపాటి వేంకటేశ్వరరావు,పి సి సి అదికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం,సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజెండ్ల సాయికుమార్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, రాష్ట్ర ఓ బి సి నాయకులు హారికా నాయుడు మరియు పి సి సి సభ్యులు, బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నగర కార్పొరేటర్లు, మాజి మున్సిపల్ చైర్మన్ లు,మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



ఖమ్మం: ఏప్రిల్ 27, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘంఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పెహల్గాం లో జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన అమాయకులైన భారతీయుల ఆత్మశాంతికై సంఘీభావ ర్యాలీ ని గాంధీచౌక్ గుండా పివిఎస్ఆర్ రోడ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి అమాయకులైన భారతీయులకు ఆత్మశాంతికి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఈకార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు కల్వకుంట్ల గోపాలరావు గెల్లా కృష్ణవేణి మాడిశెట్టి మదన్మోహన్ పాలకవర్గం మాశెట్టి వరప్రసాద్ రాయపూడి రవికుమార్ రాయపూడి జయరాం వూటూరి లక్ష్మీ నరసింహారావు బూర్లె పుల్లారావు పాల్వాయి వేంకటేశ్వర రావు కొణతం లక్ష్మీనారాయణ కొంకిమళ్ళ మృత్యుంజయరావు పసుమర్తి సాంబశివరావు వీరవెల్లి రాజేష్ సముద్రాల రాజేశ్వరి కంది బండ వేణుగోపాల్ వంగవీటి నవీన్ ఓరుగంటి వెంకటేశ్ బాబు వేంశెట్టి మోహన్ రావు బిజ్జాల విశ్వనాథం తేలుకుంట్ల ఓంకార్ ఓలేటి రవికిరణ్ కుమార్ షరాబు అజయ్ బూర్లె లక్ష్మీనారాయణ మేళ్లచెరువు కాంతారావు పోలా హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 30వ డివిజన్‌లో ఉచితంగా పచ్చడి మామిడి కాయలు పంపిణీ



ఖమ్మం: ఏప్రిల్ 27, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం మూడవ పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు 30వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివ కుమార్ వారి శ్రీమతి స్వాతి ఆధ్వర్యంలో ఉచితంగా పచ్చడి మామిడి కాయలను 950 కుటుంబాలకు పంపిని చేశారు . ఈ కార్యక్రమం లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల శ్రీను దారావత్ శివ కమల వేణు పిల్లలమరి సతీష్ మహిళా యూత్ సభ్యులు స్పందన కొత్త జ్యోతి మమత యామిని శిరీష ఉష స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# యారగర్ల.పిచ్చయ్య మృతికి సంతాపం తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: ఏప్రిల్ 27, ( నగర నిజం బ్యూరో): ఖమ్మం,వి. వెంకటాయపాలెం గ్రామంలో ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల. హనుమంతరావు పితృమూర్తి యరగర్ల. పిచ్చయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్.కోటేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,నవీన్ రఘునాథపలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నయ్య నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు







(నగర నిజం ) రాయికోడ్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహంకు,పూలమాల వేసి,బీఆర్ఎస్ పార్టీ జెంఢావిష్కరణ చేయడం జరిగింది. తదనంతరం మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి,మండల కేంద్రమైన రాయికోడ్ లో ర్యాలీ గా,చలో వరంగల్ బహిరంగ సభకు,బయలుదేరటం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,చెల్లెళ్ల విఠల్,ప్రధాన కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు మల్లేశ్ కురుమ,వీరభద్రేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మేన్, సంగమేశ్వర్ పాటిల్,వరం కమిటీ మాజీ చైర్మన్ తుకారాం,బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నాజీం పాటిల్, విమైనార్టీ మండల కోప్షన్ అబేద్ అలీ,యూత్ అధ్యక్షులు అంజీ ముదిరాజ్,తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్,మండల సీనియర్ నాయకులు,చంద్ర శేఖర్,కిష్టారేడ్డి,మల్లు పటేల్,హనుమంత్ రావు, సంగమేశ్వర్,మల్లేశం, మాజీ యంపిటిసిలు,మాజీ సర్పంచులు, మండల, యువజన నాయకులు,వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈపీడీసీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా శ్రీదేవి రాజేశ్వరి నియామకం



హైదరాబాద్, ఏప్రిల్2 7 (నగరనిజం న్యూస్ ) కాకినాడ పట్టణానికి చెందిన ప్రముఖ సేవా సంస్థ "శ్రీ చారిటబుల్ ట్రస్ట్" అధ్యక్షురాలు వి. శ్రీదేవి రాజేశ్వరి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఈపీడీసీ) జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఈపీడీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజేశ్వరి గత కొన్నేళ్లుగా శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, మహిళా సాధికారత వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, పర్యావరణ పరిరక్షణ పట్ల ఆమెకు ప్రత్యేకమైన శ్రద్ధ, ఆసక్తి ఉన్నాయి. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న ఈపీడీసీ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గిద్దా శ్రీనివాస నాయుడు ఆమె పేరును జాతీయ ఉపాధ్యక్ష పదవికి సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీహెచ్ రంగయ్య మాట్లాడుతూ...శ్రీదేవి రాజేశ్వరి నిస్వార్థ సేవా దృక్పథం, పర్యావరణ పరిరక్షణ పట్ల ఆమెకున్న నిబద్ధత సంస్థకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రెండేళ్ల పాటు ఆమె ఈ కీలక బాధ్యతల్లో కొనసాగుతారని తెలిపారు. కాగా తన నియామకం పట్ల శ్రీదేవి రాజేశ్వరి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈపీడీసీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా తనకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని ఆమె పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన ఈపీడీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య, ఏపీ కన్వీనర్ గిద్దా శ్రీనివాస నాయుడు మరియు ఇతర సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# వివిధ గ్రామాలనుండి బి.ఆర్.ఎస్ రాజతోస్తవ సభకు తరలివెళ్లిన ప్రజలు



మొయినాబాద్,27(నగర నిజం): కేసిఆర్ పరిపాలన గ్రామాలతో పాటు మున్సిపాలిటీలలో ఆదర్శంగా ఉందని ప్రజలు కేసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారని సర్పంచ్ల సంఘం జిల్లా మాజీ కార్యదర్శి కొత్తపల్లి రాఘవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డిలు అన్నారు. వరంగల్ కేసిఆర్ సభకు ఆదివారం గ్రామ గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలు ఆవిష్కరించిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి తరలివెళ్లారు. దీంతో గ్రామాల్లో గులాబీ మయం మారింది. జెండా పండుగతో నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలతో పండుగ ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వార్డుసభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, అఖిల భారత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్, శ్యామ్రావు, శ్రీహరియాదవ్, మండల విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు నర్సింహ్మాచారి, మాజీ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి,మన్నె ప్రభాకర్ రెడ్డి,సైపాల్ రెడ్డి భాత్కు శ్రీను, శేఖర్ గౌడ్, తెలుగు వెంకటేష్ ,సీనియర్ నాయకుడు గడ్డమీది జగన్,నరసింహ,జంగయ్య,జంగా రెడ్డి,వెంకటయ్య, కొండయ్య,బోజి రెడ్డి, యాదయ్య, నాయకులు, కార్యకర్తలు జెండా పండుగ నిర్వహించుకోని భారీగా తరలివెళ్లారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన ప్రిన్సిపల్, అధ్యాపక బృందం
- ప్రిన్సిపాల్ శాలువాతో సన్మానం,మన్ననలు పొందారు





మెదక్ బ్యూరో/నగరనిజం: (మనోహరబాద్, )కూచారం గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జూనియర్ ఇంటర్ సిఇసి మొదటి సంవత్సరం మధుమిత 500 మార్కులకు 473 మార్కులు సాధించినది ,,సీనియర్ ఇ0టర్ సీఈఈ రెండో సంవత్సరంలోశైలజ 1000 మార్కులకు 943 మార్కులు సాధించింది .. ఎం పి హెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరంలో .మానస 500 మార్కులకు 457 మార్కులు ,,అలాగే రెండవ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు లో .నిక్షిత 1000 మార్కులకు 951 మార్కులతో కేజీబీవీ తూప్రాన్ కళాశాల కు ,ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రుల కీర్తిప్రతిష్ఠలు పెంచి కళాశాల అధ్యాపక బృందం అద్యాపక బృందం మరియు ప్రిన్సిపాల్ ఆర్ గౌతమి హర్షం వ్యక్తం చేసారు.

# ' కేర్ హాస్పిటల్స్‌లో ఘనంగా ది రోబోటిక్ ఎడ్జ్ 2025'

## శస్త్రచికిత్సల ఖచ్చితత్వం లో భవిష్యత్తు దిశను చూపించిన ప్రత్యేక కాన్ఫరెన్స్



హైదరాబాద్, ఏప్రిల్ 27, (నగరనిజం న్యూస్) : కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ ఆధ్వర్యంలో 'ది రోబోటిక్ ఎడ్జ్ 2025' పేరుతో ఒక ప్రత్యేక క్లినికల్ కాన్ఫరెన్స్ ను హైదరాబాద్ మారియట్ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. దేశం నలుమూలల నుండి వచ్చిన వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ ప్రముఖులు, టెక్నాలజీ పరిశ్రమ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా, గౌరవ అతిధులు ప్రముఖ నటి శ్రీమతి ప్రియాంక జవాల్కర్ మరియు ప్రముఖ దర్శకుడు శ్రీ వెంకీ అట్లూరి లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, సీనియర్ కార్డియాలజిస్ట్ మేనేజింగ్ డైరెక్టర్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్, ఆంధ్రప్రదేశ్‌బీ గ్రూప్ సిఎఫ్ఓ విశాల్ మహేశ్వరి, గ్రూప్ సిఐఓ వినోద్ రామన్, కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, జోనల్ సీఓఓ బిజు నాయర్, జోనల్ ఎవిపి , మెడికల్ హెడ్ డాక్టర్ అజిత్ సింగ్ పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో రోబోటిక్ శస్త్రచికిత్స పద్ధతులను ప్రత్యక్షంగా చూపించారు. నిపుణులు వివిధ విభాగాల్లో రోబోటిక్స్ ఉపయోగాన్ని వివరించారు. కృత్రిమ మేధస్సు వల్ల ఆరోగ్య రంగంలో వచ్చే మార్పులపై చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ నిఖిల్ మాథుర్ "కేర్ హాస్పిటల్స్‌లో రోబోటిక్స్‌ను మా వైద్య సేవల ముఖ్యమైన భాగంగా చూస్తున్నాం. ఇది శస్త్రచికిత్సలు ఇంకా ఖచ్చితంగా జరిగేలా చేసి, చికిత్సల ఫలితాలను మెరుగుపరచడమే కాక, రోగుల అనుభవాన్ని కూడా మెరుగుపరుస్తోంది. మేము కేవలం కొత్త టెక్నాలజీని తీసుకురావడమే కాదు, రోగి కేంద్రిత సంరక్షణకు ఉన్న అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ ప్రతి మార్పును కూడా తీసుకువస్తున్నాం" అని తెలిపారు.జోనల్ సీఓఓ బిజు నాయర్ మాట్లాడుతూ, "మా డాక్టర్లందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. వారు కొత్త సాంకేతికతలను స్వీకరించి, ఆరోగ్య రంగంలో మార్పుకు ముందుండి దారిచూపిస్తున్నారు. నూతన టెక్నాలజీకి అనుగుణంగా తమ విధానాలను మారుస్తూ ముందుకు సాగుతున్నారు. వారి నిరంతర ప్రయత్నాల వల్ల మా రోగులకు ప్రపంచంలోనే ఉత్తమమైన ఆరోగ్య సేవలు అందడం సాధ్యమవుతోంది" అని చెప్పారు.ఈ సదస్సులో నిపుణులు వివిధ విభాగాల్లోని మరిన్ని అంశాలను వివరణ ఇచ్చారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, కేర్ వత్సల్య ఉమెన్ అండ్ చైల్డ్ ఇన్‌స్టిట్యూట్ లో క్లినికల్ డైరెక్టర్ మరియు హెచ్ఓడి డాక్టర్ మంజుల ఆనగానీ రోబోటిక్ గైనకాలజీ గురించి మాట్లాడారు. కేర్ హాస్పిటల్స్ లో క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ హెచ్ఓడి – యూరాలజీ డాక్టర్ పి. వంశీ కృష్ణ రోబోటిక్, లాపరాస్కోపీ ఎండోయురాలజీ సర్జరీ గురించి వివరించారు. సీనియర్ కన్సల్టెంట్ హెడ్ డాక్టర్ సతీష్ పవర్ సర్జికల్ ఆంకాలజీ రోబోటిక్ సర్జరీ పై తన అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే, సీనియర్ కన్సల్టెంట్ జిఐ లాపరాస్కోపిక్ డాక్టర్ వేణుగోపాల్ పరిక్ బారియాట్రిక్ రోబోటిక్ సర్జరీ గురించి వివరించారు.

# పెహల్గాం ఉగ్ర దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి కొరకై మృత్యుంజయ యాగం





దిల్సుక్నగర్ ఏప్రిల్ 27 (నగరనిజం)గడ్డి అన్నారం,సరూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం మరియు మొగులపల్లి ఉపేందర్ గుప్త ఆధ్వర్యం లో కొత్తపేట లోని కన్యక పరమేశ్వరి దేవాలయం లో భారత దేశ సైనికుల కోసం,పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పుల లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతి కోసం, భారతదేశ ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉండాలని సుదర్శన సంహిత లక్ష్మి నరసింహ వారి మహా మృత్యుంజయ, శత్రుంజయ,ఋణ విమోచన యజ్ఞం నిర్వహించారు.

**కాశ్మీర్ లో పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి చేయడం హేమమైన చర్యని ఉపేందర్ గుప్త మండిపడ్డారు.**

సనాతన అఖండ భారతదేశం మళ్లీ పునర్ నిర్మాణం కావాలని ఆకాంక్షించారు. హిందువులనే టార్గెట్ చేసుకొని తీవ్రవాదులు అత్యంత దారుణం గా కాల్చివేయడం మనస్సు కలిసివేసిందని నాగరాజ్ స్వామి అన్నారు.హిందువులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని తీవ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఉగ్రవాదులు దాడి చేయాలంటే భయపడే స్థితి లో ప్రతి చర్య ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద గుప్తా, తెలంగాణ టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బాలరాజు గుప్తా, ఎల్వీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా మందిర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

- సేవా సమితి అధ్యక్షులు కటంగూరి ఎస్ఎన్ రెడ్డి





హనుమకొండ ఏప్రిల్ 27 (నగరనిజం న్యూ స్):శ్రీ రామకృష్ణ సేవా మందిర్ లో "ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిషన్స్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరంహోమియో పతిక్ వైద్య శిబిరం డాక్టర్లు.. డా.సుధాకర్ రావు, డా. శివకుమార్ రెడ్డి, డా.గీతాలక్ష్మి, డా.కీర్తి మరియు ఫార్మసిస్ట్ కృపాకర్ రెడ్డి దాదాపు 40 మంది పేషెంట్లను పరీక్షించి అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చారు. అమృత న్యూట్రిషన్ సెంటర్ కు సంబంధించిన ప్రతినిధులు సుభాష్ మరియు నందిని మరో వెల్నెస్ సెంటర్ నిర్వహించి, సుమారు 36 మందికి కరేడా స్కానర్ పరీక్షలు జరిపి మానవ శరీరంలో ఏర్పడు అనారోగ్య కారణాలు వాటిని అదుపు చేయడానికి నిజ జీవితంలో పాటించాల్సిన ఆహారపు అలవాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి, ప్రతినిధులు తిరుపతి రెడ్డి, సూర్య, రాధిక, సరోజనమ్మ, లక్ష్మీరావు, మూల లక్ష్మీదేవి, పార్వతి, వీణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు





నగర నిజం రిపోర్టర్ శ్రీను : సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లోని యూసుఫ్ పూర్ గ్రామ మాజి సర్పంచ్ జైపాల్ రెడ్డి పాటిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద భద్రప్ప పాటిల్ లు అన్నారు. ఆదివారం గ్రామ నాయకులతో కలిసి నగర నిజం ప్రతి నీదితో మాట్లాడారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయి లో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పార్టీలకు అతీతంగా అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నారమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యత క్రమంగా అమలు చేస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశం తో రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశ పెట్టి దరఖాస్తులను స్వీకరిస్తున్నారన్నారు.ఈ పథకం తో లక్షల మంది ఉపాధి పొందుతారన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ పేదల సొంతింటి కల నెరవేర్చడం పై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏళ్లుగా ఎదురు చూస్తున్న లబ్దిదారులకు రేషన్ కార్డులను మంజూరు చేస్తోందన్నారు. ఉచిత బస్, వంట గ్యాస్ పై సబ్సిడీ అమలవుతున్నాయాన్నారు. గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులు, పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు తదితర వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా గ్రంథాలయాల సంస్థల ఛైర్మెన్ జి. అంజయ్య ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఛిద్రమైన గ్రామీణ రోడ్ల మరమ్మత్తు, నూతన సిసి రోడ్ల నిర్మాణం చురుకుగా కోనసాగుతుండటం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజామియా,వి. సంగప్ప, జి.జనార్దన్ రెడ్డి, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# 30 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్







షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 27 నగర నిజం అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు, నందిగామ చౌదర్ గుడెం, కొందుర్గ్, ఫరూఖ్ నగర్, కేశం పెట్ మండలం మరియు షాద్ నగర్ పట్టణానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 13.37,500 (పదమూడు లక్షల ముప్పై ఏడూ వేలు 500) విలువ గల సిమ్ఆర్ఎఫ్ చెక్కులను షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్, ఎస్బి పల్లి మాజీ సర్పంచ్ ఆంబాటి ప్రభాకర్, సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, దయానంద్ గుప్తా, చేగురు ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్, భాస్కర్ గౌడ్, బుగ్గ శ్రావణ్, బుగ్గ సాలయ్య, బుగ్గ నరసింహ, కావలి భీమయ్య, నర్సప్పగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ సౌత్ ఇండియన్ బ్యాంక్ ఏటీఎంలో చోరీకి విఫలయత్నం

- సీసీ కెమెరా తో పాటు అలారం వైర్లు కత్తిరించి ఏటీఎంలోనికి ప్రవేశించిన దుండగుడు
- ఏటీఎం మిషన్ తెరుచు కోకపోవడంతో పలాయనం చిత్తగించిన దుండగుడు
- కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఆర్జీఐఏ పోలీసులు




రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఏకంగా ఏటీఎం లో చోరీకి విఫలయత్నం చేసిన దుండగులు... ప్రయత్నం ఫలించకపోవడంతో పలాయనం చిత్తగించారు. కలకలం రేపిన ఈ ఘటన రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల సౌత్ ఇండియన్ బ్యాంక్ లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మరోవైపు రంగం లోకి దిగిన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు... సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.... శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల సౌత్ ఇండియన్ బ్యాంక్ ఏటీఎం లోకి ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగుడు చోరీకి విఫలయత్నం చేశాడు. పక్కా ప్రణాళికతో ఏటీఎం లోకి ప్రవేశించిన దుండగుడు... ముందుగానే సీసీ కెమెరా తో పాటు అలారం వైర్లను కత్తిరించి చోరీకి స్కెచ్ వేశాడు. అయితే ఎంత ప్రయత్నించినా ఏటీఎం తెరుచుకోకపోవడంతో దుండగుడు తన ప్రయత్నాన్ని విరమించుకొని పలాయనం చిత్తగించాడు. సమాచారం అందుకున్న వెంటనే ఆదివారం ఉదయం ఘటన స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ ఆర్జీ.ఐ.ఏ పోలీసులు క్లూస్ టీం బృందాలను రంగంలోకి దింపి ఆధారాలు సేకరించారు. మరోవైపుసీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి జాడ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.

# నేడు భూభారతిపై అవగాహన సదస్సు

- హాజరుకానున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే,
- కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి వెల్లడి




మహేశ్వరం ఎప్రిల్ 27 (నగరనిజం) : భూభారతిపై అవగాహన కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరవ్వాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని టంకరి రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నేడు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బూ బారతి కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డితో పాటు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలోని రైతులు వివిధ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# శ్రీగిరి పల్లి గ్రామంలో 227,228 బూత్ అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమం



గజ్వేల్ మండలం, ఏప్రిల్,27,(నగర నిజం): రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ ఎంపీ మదవనేని రఘునందన్ రావు, జిల్లా రథ సారథి భైరి శంకర్ ముదిరాజు ఆదేశాల మేరకు మండల పరిధిలోని శ్రీ గిరిపల్లి గ్రామ బుతులు 227.228 గ్రామ బుతు అధ్యక్షులు గా కనకయ్య, కరుణాకర్ లను నియమించిన మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక ఎన్నికల్లో విజయం ఏ లక్ష్యంగా పనిచేయాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీం కూమార్,బాచిని శివప్రసాద్,సందా అశోక్ యాదవ్,శివకూమర్,చందు,నరేష్, ఆంజనేయులు, అనిల్, కుమార్ చందు, సతీష్, అశోక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లిలో బిఅర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



జగదేవపూర్ మండలం, ఏప్రిల్ ,27,(నగరనిజం):: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగదేవపూర్ మండలంలోని వట్టిపల్లి గ్రామం లో బి అర్ ఎస్ పార్టీ జెండాను గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జెండా ఎగురవేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భూమా విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కొలిపాక రాములు, మోహన్ రెడ్డి బాల్ రెడ్డి, డాక్టర్ వెంకటయ్య, సల్లూరి కనుకయ్య, తలారి నర్సింలు, వెంకటేష్, సురేష్, జానీ, సూరి,గొల్ల కనుకయ్య,కర్ణాకర్, శ్రీరాముల కనుకయ్య ,బాబు, కుమ్మరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విమానాశ్రయం సరే... ఆర్టీసీ బస్ స్టాప్ ఏదీ....?

- నిలువ నీడ లేక మండుటెండలో రోడ్లపై ప్రయాణికుల అవస్థలు పట్టించుకోని సర్కార్
- శంషాబాద్ లో ఆర్టీసీ ప్రయాణికుల వెతలు









రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి):అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ప్రపంచ చిత్రపటంలో చోటు దక్కించుకున్న శంషాబాద్ లో ఆర్టీసీ బస్టాండ్ లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. పేరు గొప్ప.... ఊరు దిబ్బ అన్న చందంగా నిలబడడానికి నీడ లేక ఆర్టీసీ బస్సుల కోసం మండుటెండలో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇది టోటల్ గా రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ పరిస్థితి. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ పేరు వినగానే అందరికీ టపీమని గుర్తుకు వచ్చేది అంతర్జాతీయ విమానాశ్రయం.... నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు. ఇవి నాణానికి ఒకవైపు మాత్రమే.నాణానికి మరోవైపు తొంగి చూస్తే శంషాబాద్ దయనీయ స్థితి కళ్లకు కడుతుంది. ప్రధానంగా అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకున్న శంషాబాద్ లో ఆర్టీసీ బస్టాండ్ కాదు కాదు బస్ స్టాప్ లేదు అంటే నమ్మగలరా....? బట్ నమ్మినా నమ్మక పోయినా ఇది ఎవరూ కాదనలేని చేదు నిజం. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద 2008 లో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు అయ్యాక ప్రపంచ చిత్రపటంలో చోటు దక్కించుకుంది ఈ ప్రాంతం. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు పేరు వినగానే ఈ ప్రాంతం వెలిగిపోతుందని అందరూ భ్రమపడుతుంటారు. ఔటర్ రింగ్ రోడ్డు... నేషనల్ హైవే, ఫ్లై ఓవర్లను పక్కనపెట్టి ఒక్కసారి లోపలికి తొంగి చూస్తే శంషాబాద్ వాస్తవ పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటైన శంషాబాద్ లో కనీసం ఆర్టీసీ బస్ స్టాప్ లేదు అంటే నమ్మగలరా. బట్ నమ్మి తీరాల్సిందే....ఎందుకంటే ఇది ఎవరూ కాదనలేని చేదు నిజం.ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర వంటి దక్షిణాది రాష్ట్రాలను కలిపే ప్రధాన జాతీయ రహదారి శంషాబాద్ మీదుగా కొనసాగుతుంది. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్నట్లుగా శంషాబాద్ మీదుగా వెళ్లే ప్రధాన జాతీయ రహదారి (హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి) పై కనీసం ఆర్టీసీ బస్ స్టాప్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండకు ఎండుతూ.... వర్షానికి తడుస్తూ ఎప్పుడొస్తుందో తెలియని బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి రోడ్లపై నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రధానంగా రంగారెడ్డి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి ఉన్నత చదువుల కోసం శంషాబాద్ కు వచ్చే విద్యార్థుల తో పాటు వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.గమ్యస్థానానికి చేర్చే బస్సుల కోసం గంటల తరబడి మండుటెండలో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల నుండి....ముఖ్యమంత్రుల వరకూ....ప్రధానమంత్రి నుండి రాష్ట్రపతి వరకు ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో వీఐపీలు, వీవీఐపీలు ప్రతిరోజు శంషాబాద్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ మండుటెండలో రోడ్లపై వెలసిన బస్సుల కోసం పడిగాపులు కాస్తున్న ప్రయాణికుల వైపు ఏ ఒక్కరు తొంగి చూడడం లేదు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై దారి పొడవునా ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్లు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం....శంషాబాద్ లో మాత్రం ప్రయాణికుల కష్టాలను గాలికి వదిలేసారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి శంషాబాద్ వద్ద ఆర్టీసీ బస్ స్టాప్ లను నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. మరి ప్రయాణికుల గోడును పాలకులు ఇప్పటికైనా పట్టించుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.....!

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,27,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ క్రియాశీలక కార్యకర్తల సమావేశం గజ్వేల్ పట్టణంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ గజ్వేల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఎగరడం ఖాయం ప్రతి వార్డులో బిజెపి కమిటీలతో బలంగా ఉంది పార్లమెంట్ ఎన్నికల్లో మున్సిపాలిటీలో అత్యధికంగా ఓట్లు రావడం భవిష్యత్తు గెలుపుకు నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిజెపికి పట్టం కొట్టడంతో పట్టణ ప్రజలు బిజెపి వైపు ఉన్నామని నిరూపించారు. జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు దిశగా క్రియాశీలక సభ్యులు పనిచేయాలని దశానిర్దేశం చేయడం జరిగింది. ఏ విధంగా దేశంలో ఆర్టికల్ 370 రద్దు చేసి, ఎన్నికలు పెట్టి, జమ్మూ - కాశ్మీరీ ప్రజలకు పర్యాటక రంగం ద్వారా జీవనోపాధి కల్పించారు. ప్రధాని మోదీ నేటి వరకు కొన్ని కోట్లమంది జాతీయ అంతర్జాతీయ పర్యాటకులు జమ్మూ - కాశ్మీర్ కి విహారయాత్రకు వెళ్ళారు. భారతీయులెందరో జమ్మూ - కాశ్మీర్ ను సందర్శించడాన్ని, జమ్మూ - కాశ్మీర్ లోని ప్రజలు స్వయం ఉపాధి చేసుకుంటూ బతకడాన్ని జీర్ణించుకోలేని తీవ్రవాదులు, అదే పర్యాటక రంగాన్ని నాశనం చేసేందుకే ఈ ఉగ్రదాడి చేసారు భారతీయ పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న ఆ తీవ్రవాదులను, తీవ్రవాద సంస్థలను మట్టుబెట్టే వరకు ప్రధాని మోదీ విశ్రమించారు, బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తారు. కల్వకుంట్ల కుటుంబం తీవ్రవాదులకేమి తక్కువ కాదు, రేవంత్ రెడ్డి వీరి కన్నా ప్రమాదకరం! కాళేశ్వరం ప్రాజెక్టు డీ.పీ.ఆర్. ఆమోదం అవ్వకముందే ప్రాజెక్టు మొదలుపెట్టి, నచ్చినట్టు ప్రాజెక్టు ప్లానింగ్ లో, నిర్మాణ ప్రదేశాలలో, ప్రణాళికలలో మార్పులు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుని ఆదరా బాదారాగా కట్టాల్సిన అవసరమేముండె ఇన్నెండ్లు కాళేశ్వరం అవినీతిపై ఆరా తీస్తాం, కేసిఆర్ ను జైలు లో వేస్తాం అని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఎందుకు గమ్మున ఉన్నాడు అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మన్నెం శశిధర్ రెడ్డి, సిల్వర్ జనార్ధన్, చెప్యాల వెంకటరెడ్డి, మహిళా నాయకురాలు సుమతి, కుంకుమ రాణి, నీరజ, మమత, భక్త మాల బిజెపి క్రియాశీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ





పెద్ద అంబర్పేట్ / నగరనిజం: కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పెద్ద అంబర్పేట్ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ ఎనిమిదో వార్డ్ కమ్యూనిటీ హాల్ నుండి ప్రధాన రహదారి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు, స్థానికులు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఉగ్రవాదులను త్వరగా పట్టుకొని అత్యంత కిరాతకంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..జమ్మూ కాశ్మీర్ పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరం. మేము ఈ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. దేశ సమగ్రతను కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉందన్నారు. . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సిద్ధంకి కృష్ణారెడ్డి వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, రామలింగం, బొర్ర అనురాధ సురేష్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ పాలడుగు నాగార్జున, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగు నితిన్, నాయకులు దాసరి నర్సింగ్ రావు, గంటా శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, చర్లపల్లి శంకరయ్య గౌడ్, సిద్ధంకి మోహన్ రెడ్డి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి ,పాడి జంగయ్య, శేఖర్, భరత్ కుమార్, నాగేష్, అశోక్ రెడ్డి బిక్షపతి, జ్ఞానేశ్వర్, మోతే అప్పన్న,అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించిన రజదోత్సవ సభతో తాండూరులో బిఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని రుజువైంది

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హాబీబ్లాల...
- మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి



నగర నిజం తాండూరు ప్రతినిధి ఏప్రిల్ 27.బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఉద్దేశించి తాండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హాబిబ్ లాల, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తీలో నిర్వహించిన ఛలో వరంగల్ రజతోత్సవ సభకు తాండూర్ నియోజకవర్గం నుంచి జనాదరణ కరువైందని ఈ సందర్బంగా అన్నారు.గతంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ సమావేశాలకు ఒక్కొక్క గ్రామానికి ఒక్క బస్సు పంపేవారు. ప్రస్తుతం ఇప్పుడు మూడు, నాలుగు గ్రామాలకు ఒక్క బస్సును పంపిన కూడా జనంతో బస్సు నిండిన పరిస్థితి. లేదని రుజువైంది.గతంలో ప్రతిపక్షాలు సభలు నిర్వహిస్తే, అధికారం పోలీస్ బలంతో సభలను అడ్డుకునే ప్రయత్నం బీఆర్ఎస్ పార్టీ చేసేది. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి ఆంక్షలు విధించకుండా ప్రభుత్వం తరపున ఆర్టీసీ బస్సులను అనుమతించిన కూడా చాలా గ్రామాలలో ఖాళీ బస్సులే దర్శనం ఇచ్చాయి...గత వారం రోజుల నుంచి వరంగల్లో నిర్వహించే సభకు ముందే విచ్చలవిడిగా అంగు ఆర్భాటాలు చేసి, ప్రభుత్వ భవనాలపైన కూడా సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను అతికించి ప్రచారం చేసిన జనాలు రాకపోవడంతో తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో అలజడి మొదలైందని అన్నారు.వరంగల్ రజతోత్సవ సభకు డబ్బులు ఇచ్చి జనాలను తరలించిన, ఆశించిన స్థాయిలో జనం రాకపోవడంతో పాటు, మన తాండూర్ నియోజకవర్గ ప్రాంతం నుంచి వెళ్లిన నాయకులు సభా ప్రాంగణంకు చెరకుండనే వెనుతిరిగినట్లు సమాచారం ఉందని అన్నారు.ఈ సభ ద్వారా తాండూరు ప్రాంతంలో జనాలు ప్రజా ప్రభుత్వంకు పూర్తిగా మద్దతు ఇస్తూ స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నాయకత్వానికిజై కొడుతున్నారని మరోసారి తెలిసొచ్చేలా రుజువైందని ఈ సందర్భంగా అన్నారు.

## కాశ్మీర్ ఉగ్రవాదులను శిక్షించాల్సిందే - చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ -

- టెర్రరిస్టులు అమాయకులను పొట్టన బెట్టుకున్నారని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆవేదన



రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి):కాశ్మీర్ లోని పెహల్గావ్ లో అమాయక పర్యాటకులను ఊచకోత కోసిన టెర్రరిస్టులకు తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిందేనని రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. టెర్రరిస్టులకు ఊతమిస్తున్న పాకిస్థాన్ కు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కాశ్మీర్ భూతల స్వర్గం వంటిదని, అలాంటి ప్రదేశానికి దేశ విదేశాలను ఉండే కాకుండా ప్రపంచ దేశాల నుండి సైతం పర్యాటకులు అక్కడికి వస్తారని ఆయన పేర్కొన్నారు. అయితే భారత్ ఎదుగుదలను చూసి ఓర్వలేక పాకిస్తాన్ టెర్రరిస్టులను ప్రేరేపిస్తూ భారతదేశం పైకి ఉసిగొల్పుతోందని ఆయన మండిపడ్డారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు భూతల స్వర్గం కాశ్మీర్ లో అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులకు తెగపడడం, పదుల సంఖ్యలో పర్యాటకులను ఊచ కోత కోయడం క్షమించరాని నేరం అన్నారు. కాశ్మీర్ లో ఉగ్రవాదుల దుశ్చర్యతో భారతదేశం రగిలిపోతోందని చెప్పారు. యావత్ దేశం ఈ ఘటనతో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమైందని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ చెప్పారు. కాశ్మీర్ లో ఉగ్రవాదుల ఘాతకాన్ని ప్రపంచ దేశాలు సైతం ఖండించిన విషయాన్ని మర్చిపోరాదని గుర్తు చేశారు. దేశ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా భారత ప్రభుత్వం పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల అంతానికి చర్యలు తీసుకోవాలని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా కాశ్మీర్ లోని పెహల్గావ్ లో అమాయక పర్యాటకులను ఊచకోత కోసిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కాశ్మీర్ ఘటనతో పార్టీలకు అతీతంగా దేశమంతా బాధితులకు అండగా నిలిచిందని చెప్పారు. కాశ్మీర్ లో ఉగ్రవాదాన్ని తుదముట్టించడానికి కేంద్రం భేషజాలకు పోకుండా చర్యలు తీసుకోవాలని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కు విజ్ఞప్తి చేశారు. టెర్రరిస్టులు దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## తాజా మాజీ సర్పంచ్ తమ్ముడు బుయ్యని శివగౌడ్ జన్మదిన వేడుకలు



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 27 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వడ్డే రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్ హాజరై బుయ్యని శివ గౌడ్ జన్మదిన సందర్భంగా పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మాని ంచిన తాజా మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్ సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి శ్రీనివాస్ గౌడ్, ఎం మహేందర్ గౌడ్, బి వెంకటేష్ గౌడ్, బి ప్రసాద్ గౌడ్, బి జగదీష్ గౌడ్, పాల్గొన్నారు.

## తీగాపూర్, ఎస్‌బిపల్లి గ్రామాల నుంచి చలో వరంగల్ కేసీఆర్ సభ విజయోత్సవం చేద్దాం





షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 27 నగర నిజం: బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నిలబడి ప్రజా గొంతుకగా నిలిచిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,మాజీ సర్పంచ్ మైసిగళ్ల రమాదేవి రమేష్ అన్నారు.ఆదివారం వరంగల్ రజజోత్సవ సభకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,మాజీ సర్పంచ్ మైసిగళ్ల రమాదేవి రమేష్ ఆధ్వర్యంలో వరంగల్ సభకు గులాబీ దండు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కంతక పాలన చేస్తుంటే ఎదిరించి పోరాడే శక్తి ఒక్క బిఆర్ఎస్‌కే ఉందన్నారు.బిజెపి,కాంగ్రెస్ ఒక్కటేనని,ఆ రెండు పార్టీలు అనుకొని పనిచేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో తీగాపూర్ టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఉద్యమాల పురిటి గడ్డకు గులాబీ దండు కదిలింది. వరంగల్‌లో బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభకు మండలంలోని పలు గ్రామాలనుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని ఎస్ బి పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం వరంగల్ కు బయలుదేరి వెళ్లారు. బయలుదేరిన వారిలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, నాయకులు జే కృష్ణ, ఎమ్మె నరసింహ, అంబటి కృష్ణయ్య, మియ్యాడ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, మనోహర్, ఎమ్మె కుమార్, ఎమ్మె యాదయ్య, జే నందు, అంబటి రమేష్, అమరలింగం, ఆర్ల నరసింహ, జే నరసింహ, ఎమ్మె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశం శోకంలో మునిగిపోయినా బీఆర్ఎస్ పార్టీకి రజతోత్సవ సంబరాలు

### - మానవత్వం మరిచి.... నీచ రాజకీయాల పండుగ-

### -ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఇరిగి రమేష్ -



ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఇరిగి రమేష్

ఎల్.బి.నగర్ / నగరనిజం : పహల్గాం ఉగ్రదాడిలో అమాయక ప్రజలు మృతి చెందగా దేశం మొత్తం విషాదంలో మునిగిపోతుంటే, బీఆర్ఎస్ నేతలు మాత్రం వెయ్యి కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తూ రజతోత్సవ సభలకు రెడీ అవుతున్నారు. దేశభక్తి, మానవత్వం మచ్చుకైనా మిగలకుండా, ప్రజల కన్నీళ్ల మధ్య పండుగలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఇరిగి రమేష్ తీవ్రంగా విమర్శించారు.బీఆర్ఎస్ రజతోత్సవం ఎవరి కోసం? దేనికోసం?దళితుని సీఎం చేస్తామన్న హామీని మరిచిపోయినందుకా...?, దళిత యువతను చిత్రహింసలు పెట్టినందుకా? మూడెకరాల భూమి పేరుతో మోసం చేసి, వ్యవసాయ భూములను కార్పొరేట్ కంపెనీలకు పంచిపెట్టినందుకా?డబుల్ బెడ్రూం ఇళ్లు కల చూపి పేదల ఆశలపై నీళ్లు చల్లినందుకా?ముస్లింలకు 12% రిజర్వేషన్ హామీని మోసం చేసినందుకా?నిరుద్యోగ భృతి పేరుతో యువతను మభ్యపెట్టి, ఉద్యోగ పరీక్షలను లీక్ చేసి నిరుద్యోగులను నరకం చూపించినందుకా?మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి పథకాల పేరుతో వేల కోట్ల దోపిడీ చేసినందుకా?ధరణి వ్యవస్థను ఆయుధంగా మార్చి రైతుల భూములను కబళించినందుకా?ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ మాఫియా, బెట్టింగ్ మాఫియా నడిపి తెలంగాణను చీకటి లోకంగా మార్చినందుకా?కార్ రేస్ లాంటి వ్యర్థమైన ఈవెంట్స్ కోసం ప్రభుత్వ డబ్బును దుర్వినియోగం చేసినందుకా?మూగ జీవాలను సభల పేరుతో వాడుకుని, వాటి ప్రాణాలను తీసినందుకా?సర్పంచులు, ప్రజా ప్రతినిధులను నిధుల కోసం ఎదురు చూపిస్తూ లంచాలు గుచ్చుకున్నందుకా?ఇంటర్ విద్యార్థుల మరణాలకు కారణమైన విద్యా వ్యవస్థను పాడుచేసినందుకా?పదవ తరగతి, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల పత్రాలు లీక్ చేసి లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకా?పదేళ్లు అధికారంలో ఉన్నా ప్రజలకు చేసిన మోసం:బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ పాడైపోయింది. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, యువత ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూశారు. మహిళలపై దాడులు పెరిగినా ప్రభుత్వం మౌనంగా చూసింది. నిరుపేదలు రేషన్ కార్డులు ఆశగా ఎదురుచూశారు. ఫామ్ హౌస్ పాలనలో కేసీఆర్ బలహీన నాయకుడిగా మిగిలిపోయారు.దేశం రోదిస్తుంటే బీఆర్ఎస్ నేతలకు రజతోత్సవ పండుగలు - నీచ రాజకీయాల..?ఇంకా రజతోత్సవం జరుపుకుంటూ మూగజీవాల ప్రాణాలను తుంచిపారేస్తున్నారు. ఒక్క బండికి రూ.2500 వేయడంతో ప్రాణాలకు తెగించి సభకు లాగిపారేస్తున్నారు. చనిపోయిన మూగజీవాలపై కనికరం లేకుండా పార్టీ పేర్లు రాయడం మానవత్వ హీనతకు పరాకాష్ట.?వపహల్గాం ఉగ్రదాడిలో అమాయకులు మృతి చెందిన నేపథ్యంలో దేశం మొత్తం శోకంలో మునిగిపోతే, మానవత్వం మరిచిన బీఆర్ఎస్ నేతలు మాత్రం వెయ్యి కోట్ల ప్రజాధనాన్ని రజతోత్సవం పేరిట చేస్తున్నారు. దేశానికి ద్రోహం చేసినందుకు, ప్రజలను మోసం చేసినందుకు సెలబ్రేషన్ చేయడమేనా మీ సంకల్పం అని ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఇరిగి రమేష్ గట్టిగా ప్రశ్నించారు.





## ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- తుర్కయంజాల్ మున్సిపల్ సీపీఐ(ఎం) కమిటీ సమావేశం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 (నగరనిజం) : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ సీపీఎం మున్సిపల్ కమిటీ సమావేశం రాగన్నగూడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మర్చి కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఉగ్రదాడులను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. దేశంలోఇంత పెద్ద ఇంటలిజెన్స్ వ్యవస్థ సైనిక బలగాలను ఉంచుకొని కూడా ఉగ్రవాద చర్యలను పసిగట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అమాయక ప్రజలు బలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేట్ పెట్టుబడుదారుల ప్రయోజనమే పరమావధిగా పనిచేస్తూ దేశంలోని కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను తీసుకొని వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఉచితాల పేరుతోటి ఊదరగొట్టి రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా మరిచిందని అన్నారు. ఇప్పటికి రైతు భరోసా ఎక్కడ అందలేదని, అర్హులైన వారికి రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. మరో వైపు రాష్ట్రంలోనీ ప్రభుత్వ భూములను అప్పనంగా వేలం వేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. స్థానికంగా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టు శ్రేణులు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి డి కిషన్, మున్సిపల్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, ఆశీర్వాదం, అరుణ్ కుమార్, వెంకట కృష్ణ, భాస్కర్, మాల్యాద్రి, శంకరయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు
- కందుకూరి రామచంద్రయ్యకు పోలీసుల సన్మానం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 ( నగరనిజం ) : సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. మల్లాపూర్ సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి సీపీ సుధీర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... ఒక్క సీసీ కెమెరాల 100 మందితో సమానం అన్నారు. నేరాలను అదుపు చేయాలంటే సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. గ్రామ, గ్రామాన సీసీ కెమెరాలు ఉండాలన్నారు. నిఘా నేత్రాలతోనే దొంగతనాలను అరికట్టవచ్చన్నారు. నేటి రోజుల్లో దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలంటే సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం నానక్ నగర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం యాచారం మాజీ జెడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య తమ వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. దాంతో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, డీసీపీ సునీతా రెడ్డి, హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజులు ఆయనను అభినందిస్తూ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

28 సోమవారం,ఏప్రిల్,2025

# భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

- భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 ( నగరనిజం) : రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ... ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన దాని ప్రకారం బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. దీంతో పాటే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశంలో రాష్ట్రంలో పేద ప్రజలకు, దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని వివరించారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు. భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశ ప్రజలకు సమన హక్కులు, సమన్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న బీజేపీ పాలకుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటిపైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా పార్లమెంట్ లో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బీఆర్ అంభేద్కర్ ను ఘోరంగా అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైన ఉందన్నారు. అనంతరం చెర్లపటేల్ గూడ, తుర్కగూడ, కప్పపహాడ్, తులేకలాన్ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అంతకుముందు అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ నందగిరి గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్, సీనియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, శేఖర్ గౌడ్, భూపతిగళ్ళ మహిపాల్, కొత్తకుర్మ శివకుమార్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు కొత్తకుర్మ మంగమ్మ, డైరెక్టర్లు మస్కు నర్సింహా, గులాం అక్బర్, ముత్యాల రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, రాఘవ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు

మొండిగౌరెల్లిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 ( నగరనిజం ) : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు సూచించారు. యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లిలో నిర్వహించిన ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు ఏసీపీ రాజు ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. అనంతరం ఏసీపీ రాజు మాట్లాడుతూ... యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత చదువులపై దృష్టి సారించాలన్నారు. ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడా, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని కోరారు. అనంతరం యువతను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్న తాండ్ర రవీందర్ ను ఆయన అభినందించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ... యువతకు తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. యువతను మంచి విషయాలలో ప్రోత్సహించడంలో తాను ఎల్లప్పుడూ ముంధుంటానని తెలిపారు. రాబోయే రోజుల్లో తన తండ్రి పేరుమీద ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు మధు, ప్రవీణ్, ఐలేష్, ప్రసాద్, క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నం / నగరనిజం : వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు నజ్దిక్ సింగారం నుంచి భారీగా తరలివెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**

# వివిధ గ్రామాల నుండి బీ.ఆర్.ఎస్ రజతోస్తవ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



మొయినాబాద్, ఏప్రిల్ 27(నగర నిజం) : కేసిఆర్ పరిపాలన గ్రామాలతో పాటు మున్సిపాలిటీలలో ఆదర్శంగా ఉందని ప్రజలు కేసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారని సర్పంచ్ల సంఘం జిల్లా మాజీ కార్యదర్శి కొత్తపల్లి రాఘవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. వరంగల్ కేసిఆర్ సభకు ఆదివారం గ్రామ గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లారు ఈ సందర్భంగా చిలుకూరు బాకారం పెద్దమంగళారం హిమాయత్ నగర్ అజీజ్ నగర్, బాకారం, ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలు ఆవిష్కరించిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి తరలివెళ్లారు. దీంతో గ్రామాల్లో గులాబీ మయంగా మారింది. జెండా పండుగతో నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలతో పండుగ ఉత్సవాన్ని జరుపుకున్నారు.

# వివిధ గ్రామాల నుండి బీ.ఆర్.ఎస్ రజతోస్తవ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు





మొయినాబాద్, మున్సిపాలిటీ , ఏప్రిల్ , 27(నగర నిజం) : కేసిఆర్ పరిపాలన గ్రామాలతో పాటు మున్సిపాలిటీలలో ఆదర్శంగా ఉందని ప్రజలు కేసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారని సర్పంచ్ల సంఘం జిల్లా మాజీ కార్యదర్శి కొత్తపల్లి రాఘవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. వరంగల్ కేసిఆర్ సభకు ఆదివారం గ్రామ గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లారు ఈ సందర్భంగా చిలుకూరు బాకారం పెద్దమంగళారం హిమాయత్ నగర్ అజీజ్ నగర్, బాకారం, ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలు ఆవిష్కరించిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి తరలివెళ్లారు. దీంతో గ్రామాల్లో గులాబీ మయంగా మారింది. జెండా పండుగతో నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలతో పండుగ ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో , సీనియర్ నాయకుడు జే, అఖిల భారత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్, మండల జనరల్ సెక్రెటరీ నరసింహా గౌడ్, శ్యామ్ రావు , శ్రీహరియాదవ్, విలేజ్ అధ్యక్షుడు రామ్ చందర్ ముదిరాజ్,నాయకులు, కార్యకర్తలు జెండా పండుగ నిర్వహించుకోని భారీగా తరలివెళ్లారు.

# భారత పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను బహిరంగ ప్రదేశాల్లో ఉరి తీయాలి

- సామాన్యులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య
- ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి







మొయినాబాద్ మున్సిపాలిటీ ఏప్రిల్ 27(నగర నిజం) : మండల పరిధిలోని చిలుకూరులో జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అమాయక భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యందెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారుజమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగించగా,చిలుకూరు గ్రామ యువత బహిరంగంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తపరచారు. సాయంత్రం చిలుకూరు హనుమాన్ దేవాలయం నుంచి బస్ స్టాప్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'భారత్ మాతా కి జై' ఉగ్రవాదులను శిక్షించాలి' అనే నినాదాలతో గ్రామం మార్మోగింది. పౌరుల నుంచి మంచి స్పందన లభించింది. ర్యాలీ ముగింపులో హనుమాన్ దేవాలయం వద్ద ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పర్యాటకుల కోసం మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతు: "ఇలాంటి హింసాత్మక దాడులు దేశ ఐక్యతను దెబ్బతీయలేవు. కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని బాధ్యులపై కఠినమైన శిక్షలు తీసుకోవాలని చిలుకూరు గ్రామ యువత ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ, రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు హనుమాన్ దేవాలయ వద్ద గణమైన నివాళులు అర్పించారుబాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎన్జీటీఎల్ఎఫ్, టిపియుఎస్ ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్స్ కమిషన్ యాక్ట్ అమెండ్మెంట్ బిల్ డ్రాఫ్టింగ్ కమిటీ నియామకం



కొత్తపేట్/నగర నిజం : నాన్ గవర్నమెంట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ (ఎన్జీటీఎల్ఎఫ్), తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) సంయుక్త ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్స్ కమిషన్ యాక్ట్ అమెండ్మెంట్ బిల్ డ్రాఫ్టింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి చైర్మన్ అండ్ నేషనల్ కన్వీనర్ గా డాక్టర్ విజయకుమార్ సింగ్, వైస్ చైర్మన్ గా సిహెచ్. సందీప్ రావు, ఓవర్సీఆర్ మొహమ్మద్ మోయిజ్, జనరల్ సెక్రటరీగా క్రాంతి కుమార్ రెడ్డి, ట్రెజరర్ గా వెంకటేష్ దౌత్రీ, మహిళా విభాగ్ ప్రెసిడెంట్ గా సునీత దౌత్రీ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ కమిషన్ బిల్ పార్లమెంట్లో ఆమోదం తెలిపితే ప్రైవేట్ టీచర్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రైవేట్ టీచర్లు పడుతున్న కష్టాలను పరిష్కరించే దిశగా వారి సంక్షేమం కొరకు ఈ కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ బిల్ ఆమోదం తెలిపితే ప్రైవేట్ టీచర్లకు మంచి గుర్తింపు వస్తుందని అప్పుడు ప్రభుత్వ టీచర్లు, ప్రైవేట్ టీచర్లు సమానత్వంగా సమాజంలో గుర్తింపబడతారని అన్నారు. ఇలాంటి ప్రతిపాదన ప్రపంచంలోనే ఎక్కడ కూడా చేయలేదని ముఖ్యంగా భారతదేశ చరిత్రలో ఇది మొదటిగా మేమే ప్రైవేట్ టీచర్ల కష్టాలను గుర్తించి ఈ డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ టీచర్లకు అందరికీ ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. దీని భవిష్యత్ కార్యచరణ త్వరలో అమలు చేస్తామని, వివిధ జిల్లాల్లో కార్యాలయాలు ప్రారంభించి అందరి టీచర్ల సమస్యలను తెలుసుకొని ఆ తర్వాత వివిధ రంగాల్లో ఉన్నత పదవుల్లో ఉన్న వారి అభిప్రాయాలను సేకరించి ఎంపీ, ఎమ్మెల్యేలకు తెలియజేస్తామని అన్నారు. ఈ బిల్లు తప్పకుండా ఆమోదం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ కాకపోతే మేం దేనికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులకు ఘన సన్మానం చేసి నియామక పత్రాలు అందజేశారు.

# ఆర్కే పురం వాసవి కాలనీలోని సిప్ అబాకాస్ అండ్ బ్రెయిన్ జిమ్‌లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం






ఆర్కే పురం/నగర నిజం : ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ రోడ్ నెంబర్ 8లో కోటగిరి సంధ్యారాణి నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిప్ అబాకాస్ అండ్ బ్రెయిన్ జిమ్ లో సమ్మర్ క్యాంప్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు సంధ్యారాణి మాట్లాడుతూ మా వద్ద 18 ఏళ్ల అపార అనుభవంతో అబాకాస్ అండ్ బ్రెయిన్ జిమ్ కోర్సు నేర్పిస్తున్నామని తెలిపారు. సమ్మర్ క్యాంప్ లో ఫాస్ట్ ట్రాక్ బ్యాచెస్ ప్రారంభం అయ్యాయని, రెండు నెలల పాటు ఈ సమ్మర్ క్యాంపు ఉంటుందని అన్నారు. ఆ తర్వాత వీకెండ్ లో ఒక్కొక్కరికి ఒక రోజు క్లాసెస్ తీసుకుంటామని అన్నారు. ఫీజు అందుబాటులో ఉంటుందని అన్నారు. అబాకాస్ నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో చురుకుదనం, ఏకాగ్రత, మైండ్ పవర్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, పెరుగుతాయని అన్నారు. కావున ఆసక్తి కలవారు మరిన్ని వివరాల కొరకు గూగుల్ లో సిప్ అబాకాస్ వాసవి కాలనీ అని టైప్ చేస్తే తెలుస్తాయని అన్నారు. ఫోన్ ద్వారా అయితే 9248851026 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# ఎల్బీనగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సమ్మర్ మేళా 2025 అండర్ వాటర్ ఫిష్ టన్నల్ ఎగ్జిబిషన్ ప్రారంభం








ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని పక్కన ఉన్నటువంటి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ మోయిన్ అలీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమ్మర్ మేళా 2025 అండర్ వాటర్ ఫిష్ టన్నల్ ఎగ్జిబిషన్ ఏప్రిల్ 25 నుండి జూన్ వరకు కొనసాగనున్నది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ మోయిన్ అలీ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో షాపింగ్, అమ్యూజ్మెంట్స్, ఫుడ్ కోర్ట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. టైమింగ్స్ వచ్చేసి సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఉంటాయని అన్నారు. మూడు నాలుగు, సంవత్సరాల పిల్లలకు ఉచితంగా ఎంట్రీ ఉంటుందని అన్నారు. 15 అమ్యూజ్మెంట్స్ రైట్స్ ఉన్నాయని, 150 వరకు స్టాల్స్ ఉన్నాయని అన్నారు. అమెజాన్ ఫ్రెష్ వాటర్ ఫిష్ టన్నల్ ఏర్పాటు చేశామని అందులో 300 రకాల చేపలను ప్రదర్శిస్తున్నామని అన్నారు. ఇందులో ప్రత్యేకంగా చెప్పుకునేది 60 కిలోల అతిపెద్ద ఎరోపామ చేపను ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ మొత్తం 24 గంటలు సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఇందులో దొరికే ప్రతి ఐటమ్ చాలా అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ సమ్మర్ వెకేషన్ లో కుటుంబ సమేతంగా వచ్చి ఇక్కడ సందడి చేయాలని సూచించారు. మరిన్ని వివరాల కొరకు 8686864772 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



శంకర్ పల్లి ఏప్రిల్ 27 (నగరనిజం) చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ గ్రామ వార్డు శివారులో గల గూడెపు ఓడక కుంట లో (చెరువు) గడ్డం లక్ష్మయ్య (44) ఆదివారం మధ్యాహ్నం అందాజ 12 గంటలకు శవంగా కనిపించడంతో, మృతుని భార్య గడ్డం జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టడం జరిగింది అని అన్నారు. మృతుని భార్య అయినా జయమ్మ ఫిర్యాదు మేరకు, తన భర్త శనివారం ఉదయం 10 గంటల నుండి కనపడటం లేదని, చుట్టు పక్కల వెతకగా ఆదివారం రోజున ఇలా కనపడగా, తన భర్త కి మూర్ఛ లేదా ఫిట్స్ వస్తాయని, చేపల కోసం చెరువులోకి వెళ్ళగానే ఫిట్స్ వచ్చినట్లుగా కనపడుతుందని, గతంలో కూడా తన భర్త కి 4-5 సార్లు ఫిట్స్ వచ్చి కింద పడిపోయాడని తెలిపిందని అన్నారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు ఇచ్చి విచారణ చేస్తున్నామని శంకర్ పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# -గుడిసెవాసులను ఆదుకోవాలి - సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



రంగారెడ్డి / నగరనిజం :కుంట్లూరు గ్రామ రెవిన్యూ రావి నారాయణరెడ్డి కాలనీ లో మంటల్లో కాలిపోయిన గుడిసెలను సందర్శించిన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటూ సత్యం, సిపిఐ జాతీయ సమితి నాయకులు పల్లావెంక రెడ్డి మాట్లాడుతూ అనుమానస్పదంగా అగ్నికి ఆహుతైన గుడిసెవాసులు కట్టుబట్టలు తప్ప మరేమి మిగలలేదనీ వారి పరిస్థితి హృదయ విధారంగా ఉందని వారిని రేవంత్ సర్కార్ తాత్కాలికంగా ఒక లక్ష రూపాయలు, కొంత నిత్యావసర సరుకులు ఇవ్వాలని మరియు శాశ్వతం పరిష్కారం దిశగా ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇంటినిర్మాణం పథకం లో భాగంగా ఇల్లు కట్టిఇచ్చి ఆదుకోవాలని సిపిఐ పక్షాన విన్నపం చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి, సామిడి శేఖర్ రెడ్డి పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, పొన్నాల యాదగిరి,తగిలి మధు, నవనీత, అరుణ, ప్రసాద్, వంశీ వర్ధన్,శ్రీదేవి, వెంకటేష్, సైదులు,సుజాత, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE